నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 18 జనవరి 2025 | పేజీలు 8



# ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకుందాం

**సమన్వయంతో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**టిడిపి కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల**

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో నేడు నిర్వహించబోతున్న పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే నందమూరి తారక రామారావు వర్ధంతి ఏర్పాట్లను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పరిశీలించారు. పార్టీ శ్రేణులుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నేడు ఎన్టీఆర్ వర్ధంతిని అందరం సమన్వయంతో ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. రక్తదానశిబిరం, అన్నదానం కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీ వారికి సూచించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఎన్టీఆర్ వర్ధంతి కమిటీ వారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నిల్వ ఉంచిన అక్రమ ఇసుక డంపులపై విజిలెన్స్ అధికారుల దాడులు

3 లో

## గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా

# కేంద్ర పథకాలు అమలు



**'పిఎం జన్‌మన్' పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహ అభియాన్ (పిఎం జన్‌మన్) పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పిఎం జన్ మన్ కార్యక్రమం అమలుపై గృహనిర్మాణం, పంచాయితీరాజ్, ఎపిసిపిడిసిఎల్, వైద్యారోగ్యం, విద్య, గ్రామీణ నీటి సరఫరా, బిఎస్ఎన్ఎల్, స్త్రీశిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, కార్యక్రమం అమలులో భాగంగా ఆయా శాఖలు చేపట్టిన ప్రతిపాదనలపై శాఖల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్దే లక్ష్యంతో గిరిజనులు, చెంచులు నివసిస్తున్న హాబిటేషనల్లో సురక్షితమైన గృహాలు, స్వచ్ఛమైన త్రాగునీరు, మెరుగైన ఆరోగ్య మిగతా 3లో...



## నేడు బాపట్ల లో ద్విదశాబ్ది ఉత్సవాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్ట ద్విదశాబ్ధి ఉత్సవాల కు శనివారం శ్రీకారం చుట్టడం జరుగుతుంది. దేశంలో సమాచార హక్కు చట్టం 2005 లో అమలు లోకి వచ్చి,20 సంవత్సరాలు పూర్త యినందున, ఈ ఉత్సవాలు అక్టోబర్ 12వ తేదీ వరకు నిర్వహించ బడతాయి. పది నెలల పాటు ప్రతి నెలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుంది. శనివారం ఉద యం 11 గం లకు స్త్రీ శక్తి భవన్ లో జరిగే ఈ ప్రారంభ ఉత్సవాల్లో రాష్ట్ర సమాచార కమిషనర్ శామ్యూల్ జోనా థన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఈ కార్యక్ర మానికి అందరూ విచ్చేసి, జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాపట్ల ఫోరం కార్యదర్శి డాక్టర్ పి.సి. సాయిబాబు.

## గిరిజనుల గ్రీవెన్స్ దివ్యాంగుల గ్రీవెన్స్ నాల్గవ శుక్రవారం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ప్రత్యేక దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నాల్గొవ శు క్రవారానికి మార్చినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. గిరిజన ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమంతో పాటు దివ్యాంగుల సమస్యల పరిష్కార కార్యక్రమం కలిపి నిర్వహిస్తామన్నారు.

## భూమి ఉన్న ప్రతి రైతు ఐడి నెంబర్ పొందాలి: ఏడిఏ రమణ



పామూరు, మేజర్‌న్యూస్: వెబ్ ల్యాండ్‌లో భూమి ఉన్న ప్రతి రైతు శ్రేయస్సు కొరకు త్వరలో ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ యాప్ అందుబాటులోకి వస్తుందని భూమి ఉన్న ప్రతి రైతు విఏఏల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐడి నెంబర్ పొందాలని వ్యవసాయ శాఖ ఏడిఏ ఈవి రమణ అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా శు క్రవారం మండలంలోని బలిజ పాలెం ఆర్బికె పరిధిలోని కోడిగుంపల, చింతలపాలెం గ్రామాలలో కార్యక్రమం జరిగింది. బోర్ల కింద సాగుచేసిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ రమణ మాట్లాడుతూ పంటలకు వాతావరణంలో ఆశించే చీడ పీడల నివారణకు రైతులు సకాలంలో తగు సస్య రక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయ అధికారి కె.రాధా, విఏఏ సుబ్బారావు, శివాణి, పురుగుపాటి మాల్యాద్రి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ర్యాంప్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. సుమారు 11 వేల ఓట్లు కలిగిన మేజర్ పంచాయతీ అయినా కరేడు గ్రామానికి ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. నిత్యం ప్రతి రోజు వందల వాహనాలు కరేడు నుండి సింగరాయకొండ, కావలి వైపు ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారని అలాంటి గ్రామానికి ఫ్లైఓవర్ నిర్మించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల చర్యలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజల ప్రాణాలు పోతే గాని ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారా అని ప్రశ్నించారు. చిన్న చిన్న గ్రామాలకు సైతం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించి మేజర్ పంచాయతీ కరేడు ర్యాంపు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదని దానికి కారణాలు పి.టి.పి ఫ్యాక్టరీ వారి స్థలం పోతుంద ని కావాలనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని ఆయన ధ్వజమెత్తారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణం కొరకు ఉద్యమం చేపడతామని శ్రీనివాసులు తెలిపారు.

# బధిరుల పాఠశాల సమస్యలపై కలెక్టర్‌కు గోగన అర్జీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామ శివారులో 150 మంది విద్యార్థులు ఉన్న బధిరుల పాఠశాలలో సరైన సౌకర్యాలు లేవని వాటిని సమకూర్చాలని జిల్లా కలెక్టర్ కు జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు అర్జీ ద్వారా తెలియజేశారు. ప్రతి మూడో శు క్రవారం దివ్యాంగుల కొరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతో దివ్యాంగుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కార మార్గం చూపుతున్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కు జనసేన దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు బధిరుల పాఠశాలలో విద్యార్థులు నిద్రించుటకు సరైన మంచాలు లేవని కళాశాల ప్రహరీ గోడ అసంపూర్ణంగా నిర్మించారని విద్యార్థులకు మంచాల



సౌకర్యం, పాఠశాల ప్రహరీ గోడ పూర్తి చేయాలని అర్జీలో కోరారు. కంది వెంకటరెడ్డి, వీర్రాజు, మౌలాలి, పోతురాజు, లక్ష్మి, రమేష్, తిరుమలరెడ్డి శ్రీనివాసరావు, శ్రీధర్, రామారావు తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు.రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను పరిశీలించి ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా పండించే పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను అధికారులు, ప్రజలు ప్రోత్సహిం చాలన్నారు. మరింత ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ ఉత్పత్తులను వినియోగించుకోవాలన్నారు. అధికారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను కలెక్టరేట్లోనే అందుబాటులో ఉంచామన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉత్పత్తుల అమ్మకాలు పెరిగితే కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిడి విజయనిర్మల, సేంద్రియ వ్యవసాయ డిపిఎం వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన కౌన్సిలర్ రమేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 11వ వార్డులో సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి బెల్లం నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ మొర్రి పిచ్చ య్య హాజరయ్యారు. నరసింహారావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి సంక్రాంతి సంబరాలను 11వ వార్డులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులం తా ఆర్థిక సహకారం అందిస్తున్నారని, సంక్రాంతి సందర్భం గా మహిళలకు ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్, పురుషులకు క్రికెట్, చెస్, క్యారమ్స్ తదితర ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులను ముఖ్య అతిథుల చేత ప్రదానం చేయడం జరిగిందన్నారు. తదానంతరం ఇటీవలే గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా వార్డు



సభ్యులందరు ఘనంగా సన్మానించడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ లొక్కు రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి దాసరి నరసయ్య, బెల్లం చెన్నయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు.

# విద్యుత్ విజిలెన్స్ దాడులు - రూ.12 లక్షల జరిమానా

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో విద్యు త్తును అక్రమంగా వినియోగిస్తున్న, చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారులపై విద్యుత్ విజిలెన్స్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైమావతి ఆధ్వర్యంలో సుమారు 153 మంది సిబ్బంది శుక్రవారం ఆకస్మికంగా దాడి చేసి సుమారు 12 లక్షల మేర జరిమానా వేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భ ంగా మార్కాపురం డివిజన్ పరిధిలోని డిఈలు ఏఈలు, సిబ్బంది 56 బృందాలుగా ఏర్పడి సుమారు కొమరోలు మం డల పరిధిలోని 1721 సర్వీసులను ఆకస్మికంగా తనిఖీ చేయ డం జరిగింది. వీటిల్లో విద్యుత్తు మీటర్ లేకుండా అక్రమ ంగా విద్యుత్తును వినియోగిస్తున్న 18 మందిపై 1,89,000వే లు, విద్యుత్ మీటరు ఉన్నప్పటికీ అక్రమంగా చౌర్యానికి పాల్పడుతున్న 21 మందిపై 2,81,000వేలు, అను మతించిన లోడు కంటే అదనపులోడు వాడుతున్న 86 మందిపై ఆరు



లక్షల ఇరవై ఎనిమిది వేలు, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరి వాడుతున్న ఇద్దరిపై ఎనిమిది వేలు మొత్తం మీద సుమారుగా 127 మందిపై కేసులు నమోదు చేసి సుమారు 12 లక్షల మేర జరిమానా విధించి నట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఆపరేషన్ ఈఈ పివీ నాగేశ్వ రరావు, డిఈలు శేషగిరిరావు, నాయక్, స్థానిక ఏఇ శ్రీనివా సులు, ఇతర ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి రామన్నపేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు గురి ంచి రైతులకు అవగాహన చేసి కల్పించారు. రైతు సోదరులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో అమ్ముకోవాలంటే గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ధాన్యంలో తేమ శాతం పరీక్ష చేయించుకొని షెడ్యూల్ తీసుకొని ధాన్యంలో తేమ శాతం 17శాతం ఉండేట్లు శుభ్రం చేసి తాలు లేకుండా ఉన్న ధాన్యాన్ని పిఎసిఎస్ పందిళ్లపల్లి నందు గోనె సంచులు అందుబాటులో ఉంటాయని, లేని ఎడల సొంత ఖర్చుతో వాహనం, గోనె సంచులు తెచ్చుకు న్నట్లైతే ప్రభుత్వం వారికి ఆ ఖర్చులుకి సంబంధించిన ప్రభు



త్వం రైతు అకౌంట్‌కి జమ చేయడం జరుగుతుంది అని తెలియచేశారు. ప్రభుత్వం అందించే మద్దతు ధర కు పంట ను విక్రయించాలంటే ఈ-పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్, ఏఈవో ఎం.జశ్వంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.కుసుమ కుమారి, కావ్య, సెరేనా, రుఫియా, రైతులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా జీవించండి



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నేడు నిర్వహించనున్న లెజెండరీ రక్తదాన శిబిరంలో దాతలు విరివిరిగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణ దాతలుగా జీవించా లని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నేడు ఉదయం 10 గంటలకు పట్టణం లోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో లెజెండరీ రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగు తుందన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పవిత్ర కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నగదు చెల్లింపు విషయంలో వివాదం, దాడి



గిద్దలూరు, మేజ ర్‌న్యూస్: మండల ంలోని దేవ నగరం గ్రామంలో గురు వారం రూ.50లు నగదు చెల్లింపు విషయంలో కోటేశ్వర్ రెడ్డి అనే వ్యక్తిపై గ్రామానికి చెందిన శ్రీకాంత్ పదునైన ఆయుధంతో దాడికి పాల్పడ్డాడు. కోటేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో గిద్దలూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. శ్రీకాంత్ తండ్రి నరసిం హులు గ్రామంలో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్నాడని బాధితులు ఆరోపిం చారు. 2 రోజుల క్రితం నరసింహులు నారాయణరెడ్డిపై దాడి చేయగా ప్రశ్నించినందుకు కోటేశ్వర్ రెడ్డిపై నరసింహులు కుమారుడు శ్రీకాంత్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు నవోదయ ప్రవేశ పరీక్ష



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి సంబం ధించి 6వ తరగతి ప్రవేశ పరీక్షను శనివా రం నిర్వహిస్తున్నట్లు పరీక్షా కేంద్రంచీఫ్ టి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. ఈ పరీక్షను సమర్ధవంతంగా నిర్వ హించడానికి ఇన్విజిలేటర్లకు పరీక్షకు సంబంధించిన సలహాలు, సూచనలను ఇచ్చారు. పరీక్ష నిర్వహణకు సంబంధిం చిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు సెంటర్ లెవెల్ అబ్జర్వ ర్ డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. పరీక్షకు హాజరౌ తున్న విద్యార్థులు తమ హాల్ టికెట్స్ తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తీసు కొని పరీక్ష కేంద్రానికి 10.30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఓఎంఆర్‌ను బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో బబుల్స్ చేయవలసి ఉంటుందన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో రాగి తీగ, ఆయిల్ చోరీ :ఆందోళనలో రైతులు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ :మండలంలోని కొనకనమిట్ల, గొట్లగట్టు గ్రామాలలోని రైతు పొలాల్లో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు పగలగొట్టిన అందులో ఉన్న రాగి తీగ, ఆయిల్ ను అపహరించు కెళ్ళారు. కొనకనమిట్ల గ్రామానికి చెందిన రైతులు పునుగోటి కొండారెడ్డి ,ఎద్దుల ప్రసన్న ఆంజనేయులు, గొట్లగట్టు గ్రామానికి చెందిన మరొక రైతుకు సంబంధించిన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను గురువారం అర్ధరాత్రి పగలగొట్టి అందులో ఉన్న రాగి తీగ ఆయిల్ ను దొంగలు తీసుకువెళ్లారు. శుక్రవారం ఉదయం పొలాలకు వెళ్లి చూడగా ట్రాన్సఫరాల ను పగలగొట్టి ఉండటంతో రైతులు లబోదిబో అంటున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు నీరు ఎలా పెట్టుకోవాలని ఆందోళన చెందుతున్నారు. ఉపయోగపడే సామాన్లను తీసుకొని మిగతా వాటిని అక్కడే చల్లాచేదురుగా పడవేసి వెళ్లారని రైతులు వాపోయారు . ఒకవైపు అతివృష్టి మరోవైపు అనావృష్టితో ఇబ్బందులు పడుతున్నామని, సాగుచేసిన పంటలను రక్షించుకునేందుకు అప్పులు చేసి బోర్లు వేసుకొని విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేసుకొని పంటలకు నీరు పెట్టుకుంటున్న తరుణంలో దారుణం జరిగిందన్నారు. దొంగలు అపహరించుకపోవడం వల్ల మరింత అప్పుల్లో కూరుకుపోతామని రైతులు అంటున్నారు. విషయాన్ని తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు పొలాలకు వచ్చి దొంగలు పగలగొట్టిన ట్రాన్స్ఫర్మర్లనుపరిశీలించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై టి రాజ్ కుమార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులు పొనుగోటి కొండారెడ్డి, ఎద్దుల ప్రసన్నాంజనేయులు తెలిపారు.

గత నెలలో కొనకనమిట్ల గ్రామానికి చెందిన ఇరువురి రైతులకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లను దొంగలు అపహరించుకుపోయారు. ఇప్పటికీ ఆ దొంగల ను పట్టుకున్న దాఖలాలు లేవు. వరుసగా ఈ సంఘటనలు జరుగుతుండటంతో రైతులు భయాందోళన చెందుతున్నారు.

## నిల్వ ఉంచిన అక్రమ ఇసుక డంపులపై విజిలెన్స్ అధికారుల దాడులు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి మండల పరిధిలో విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇసుకను అందించాలన్న సదుద్దేశంతో ఉండగా ఇది అక్రమార్కుల పట్ల ఒక వరంగా మారింది. ఇది ఆసరాగా చేసుకుని ఇసుకాసురులు ఇసుకను పగలు తోడుతూ, రాత్రులు అమ్ముకుంటూ ఉన్నారు. విజిలెన్స్ అధికారులు మండలంలోని ఇసుక రీచ్‌లపై దాడులు చేసే భాగములో గుండ్లాపల్లి గ్రామంలో వల్లెపు రాముడు అను వారు హైవేకి కూసంత దూరంలో హైవే నుండి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు పోయే మార్గంలో రోడ్డుకు దక్షిణం వైపు అక్రమంగా భారీగా నిల్వ ఉంచిన ఇసుక డంపును తనిఖీ చేసి ఆ డంపును సీజ్ చేసి రెవిన్యూ అధికారులకు అప్పగించారు. ఈ దాడులలో విజిలెన్స్ అధికారులు వెంట మద్దిపాడు తహశీల్దార్ సుజన్ కుమార్, మద్దిపాడు ఎస్సై. శివరామయ్య ఉన్నారు.

## ఈ పంట నమోదు చేయించుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: 5,6 రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులు భాస్వరం ఎరువు ఎక్కువగా ఉండే వాటిని పూర్తిగా ఆపివేయాలన్నారు. బలం మందులైన మ్యక్స్-4గ్రాములు,19.19.19 ,43.0.45 పైపాటుగా అందించాలి. నల్లి నివారణకు ఓమైట్ లేదా అబాసిన్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## 19న వెలుగొండ అఖిల గాండ్ల అన్న సత్ర సమావేశం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గార్లదిన్నె పంచాయతీ శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోని గాండ్ల సంక్షేమ అన్న సత్ర సమావేశం ఈనెల 19 న ఉదయం 10 గంటలకు ప్రారంభమౌతుందని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగును. కనుక ప్రకాశం జిల్లాలోని గాండ్ల సామాజిక వర్గ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని మరియు ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తంగేళ్ల నాగభూషణం జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బచ్చల శివప్రసాద్, వరికుంట్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, భీమవరపు పిచ్చయ్య హాజరవుతున్నారన్నారు.సమావేశం అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడమైనదని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని కలివేలపల్లి గ్రామానికి చెందిన యోన పనుల నిమిత్తం దొనకొండకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కలివేలపల్లి సంగాపురం మధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది టెక్నీషియన్ వెలుగొండయ్య పైలట్ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. విషయం తెలుసుకున్న డిఈ రాజేంద్రప్రసాద్, డిఎం కుమార్, 108 వాహన సిబ్బందిని అభినందించారు.

## క్యాన్సర్ మనో వేదనతో వృద్ధురాలు ఆత్మహత్య

కనిగిరి, మేజర్‌న్యూస్: కాన్సర్ వ్యాధి మనో వేదనతో వృద్ధురాలు ఉరేసుకుని మృతి చెందిన సంఘటన అర్బన్ కాలనిలో శుక్రవారం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న బత్తుల అనంతమ్మ (55) గత మూడు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నది. క్యాన్సర్ వ్యాధి మానసిక వేదనకు గురై శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఉండగా మృతురాలి కుమారుడు తిరుపతయ్య గమనించి తన తల్లిని కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకొని వెళ్లగా డాక్టర్ పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. వైద్యుల రిపోర్టు మేరకు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా వైతొలగాలి

### 19న రాష్ట్రానికి అమీషా రాకను వ్యతిరేకిస్తూ నిర్వహించే నిరసనలను జయప్రదం చేయండి

### వామపక్ష పార్టీల నాయకుల పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఈనెల 19వ తేదీన విజయవాడ రాకను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ దేశంలో బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ మంత్రి ప్రణాళిక అబద్ధంగా అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఆర్. వెంకట్రావ్, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సూచనలు పాటించండి - విలువైన జీవితాన్ని కాపాడుకోండి: ఎస్ఐ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు నుండి వెల్లంపల్లి గ్రామానికి వెళ్లే నేషనల్ హైవే సర్వీస్ రోడ్లో ఆపోజిట్ డైరెక్షన్లో వచ్చే వాహనదారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు సేఫ్టీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు స్థానిక ఎస్సై శివరామయ్య ఫైన్ వేసి, ప్రతి ప్రయాణికులు ఆపోజిట్ డైరెక్షన్లో వస్తే ప్రమాదం పొంచి ఉందని తెలుసుకోవాలని, అలా రాకుండా రోడ్డు భద్రత రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాలని, విలువైన జీవితాన్ని కాపాడుకోవడానికి వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు. శుక్రవారం రోడ్డు భద్రత విధుల్లో భాగంగా అపసవ్య దిశలో వెళుతున్న వాహనదారులకు సుమారు 15 చలానాలు, రూ.7వేలు ఫైన్‌లు విధించారు.

## పామర్తి గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలి: తన్నీరు సింగరకొండ

బాపట్ల మేజర్‌న్యూస్: అధికారంలోకి రాకముందు మేము ఎస్సీల కోసం ఎస్టీల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కష్టజీవులు కోసం పని చేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినాక ఈ వర్గాలను పక్కకి నెట్టి వేసే పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని నీవ్యతిరేక విధానాలను విడనాడాలని పేద వారికి కష్టజీవులకు సరైన న్యాయం చెయ్యాలని న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాడుతుందని తెలియజేశారు బాపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం పామర్తి గ్రామంలో సిపిఐ బాపట్ల జిల్లా సమితి సందర్శించి గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్, బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, బి కే యం యు నాయకుడు సన్నమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర పథకాలు అమలు

మొదటిపేజీ తరువాయి

సంరక్షణ, విద్య, పోషకాహారం, రహదారి, టెలికమ్యూనికేషన్స్ కనెక్టివిటీ, అలాగే స్థిరమైన జీవనోపాధికి అవకాశాలతో వివిధ శాఖలకు సంబంధించిన 11 ఇండికేటర్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిర్దేశించడం జరిగిందన్నారు. ఆ ఇండికేటర్స్ కింద మంజూరైన పనులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకొంటూ, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సందీప్ కృపాకర్, ఐటిడిఎ పిఓ వెంకట శివ ప్రసాద్, పిడి హౌసింగ్ శ్రీనివాస ప్రసాద్, ఐసిడిఎస్ పిడి హేన సుజన, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, సీపీడీసీఎల్ ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి బెన్హార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన సోమయ్య వర్ధంతి



నాగులుప్పలుడు, మేజర్‌న్యూస్: మండలంలో ఉప్పుగుండూరులోని దళిత కాలనీలో విద్యా వ్యాప్తికి కృషి చేసిన ఎయిడెడ్ స్కూల్ పూర్వ కరస్పాండెంట్ దివంగత శిఖ చిన సోమయ్య 6వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. స్థానిక అరుణోదయ వృద్ధ ఆశ్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు సీనియర్ ఎడిటర్ శిఖ సంధ్యా సుందర్, రిటైర్డు డిపో మేనేజర్ కె. జె నవీన్ కుమార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయురాలు దయావతి, అనిత, జిల్లా కోర్టు సీనియర్ అసిస్టెంట్ కొలకలూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులోని పెరల్స్‌డ్రెస్సెస్ అండ్ బ్యూటీ పార్లర్ యజమానురాలు ఆరికట్ల సుమతిపై ఒంగోలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు విచారణ జరిగింది. స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి నీలా సురేష్ బాబు శుక్రవారం సాయంత్రం ఈ కేసును విచారణ నిర్వహించారు.

గత నెల 26వ తేదీన మంగమూరు రోడ్‌లోని గాయత్రి మందిరం వద్ద పెరల్స్ బ్యూటీ పార్లర్‌లో చేసే దళిత మహిళల అయినా మట్టిగుంట శ్రీ కన్య కొట్టు కౌసల్యను దళిత యువతులను బ్యూటీ పార్లర్ యజమాని కులం పేరుతో దూషించి అవమానించి బెదిరింపులకు గురి చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సీ మహిళలపై కౌంటర్ కేసు ప్రైమ్ నెంబర్ 721/2024 నమోదు చేశారు. ఈ ఎస్సీ ఎస్టీ కేసులో ముద్దాయి అయినా ఆరికట్ల సుమతీని అరెస్టు చేయాలని, సుమతి పెట్టిన కౌంటర్ కేసుని ఎత్తివేయాలని ఈ రెండు కేసుల విచారణ అధికారి నీల సురేష్ బాబును మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకమాను రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు నీలం నాగేంద్రరావు, కసుకుర్తి ఆమెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో నీటిపారుదల శాఖ ద్వారా చేపట్టిన కాలువల అభివృద్ధి పనులను ఏప్రిల్ చివరినాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాగార్జున సాగర్ కాలువలు, కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ఏప్రిల్ చివరినాటికి పనులు ప్రారంభించ డానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నాగార్జున సాగర్ కాలువలు, కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల జూన్ నాటికి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గుంటూరు పర్చూరు ఛానల్ పనుల ప్రతిపాదనలను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు అందించడానికి ఇబ్బంది లేకుండా కాలువల్లో సివిల్ వర్క్స్, పూడిక తీత పనులు చేపట్టాలని ఆయన అన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని నాగార్జున సాగర్ ఆయకట్టు చివరి భూములకు మార్చి నెల చివరి వరకు సాగు నీరు అందించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో గుంటూరు ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు వెంకటరత్నం, ఇరిగేషన్ శాఖ ఒంగోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసరావు, డ్రైనేజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. మురళీకృష్ణ, ఇరిగేషన్ శాఖ అద్దంకి డిప్యూటీవ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ మురళీ మోహన్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయశాస్త్ర డాక్టరేట్ సాధించడం అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాజకీయంగా ఉంటూ న్యాయవిభాగంలో ఉన్నతవిద్యను అభ్యసించి పిహెచ్‌డి డాక్టరేట్ సాధించిన మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్యకు అభినందనలు తెలుపుతున్నట్లు ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు, పలువురు అధికారులు అన్నారు. ఇటీవల అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ పొందిన డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అభినందన సన్మానసభ జరిగినది. శుక్రవారం స్థానికంగా మండల జాతీయ ఉపాధిహామీ పథకం సిబ్బంది ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సత్కారంలో డాక్టర్ వెంగయ్యను ఉపాధి సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది సంయుక్తంగా ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపిడిఓ, పలువురు మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతూ ప్రజలకు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతవిద్యను అభ్యసించి న్యాయవిభాగంలో రెవెన్యూ భూసమస్యలపై పరిశోధనలో న్యాయకళాశాల ఉన్నతస్థాయి అధికారుల మన్ననలు పొంది డాక్టరేట్ సాధించిన డాక్టర్ వెంగయ్యకు మండల అధికారులు, సిబ్బంది, ఉపాధి సిబ్బంది తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో వెంగయ్య మరింత ఉన్నత పదవులు పొందాలని ప్రజలకు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మానగ్రహీత డాక్టర్ వెంగయ్య, ఎంపిడిఓ యం.రంగ సుబ్బారాయుడు, వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణ, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు ఏ.రామకృష్ణంరాజు, బొబ్బూరి రమేష్, చావా సుబ్బయ్య, బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, పునుగుపాటి వెంకటేశ్వర్లు, పఠాన్ ఖాజా, బండారు మల్లికార్జున, కె.వెంకటకొండయ్య, ఉపాధి హామీ పథకం సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఐఆర్ ప్రకటించకపోతే ఉద్యమం




పామూరు, మేజర్‌న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం మౌనం వీడి వెంటనే 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించకపోతే ఉద్యమం తప్పదని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ఒమేగా కాలేజీనందు శుక్రవారం ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు కె.ఎర్రయ్య అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణాతరగతుల సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి,నరసింహారెడ్డిలు మాట్లాడుతూ, 11వ వేతన సవరణ గడువు ముగిసి 18 నెల లు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ ఊసేలేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల గోడు వినే అవకాశం ఇవ్వ కుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చి,అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఉద్యోగుల సమస్యలు ఆర్థిక ప్రయోజనాలపై నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు.రావాల్సిన బకాయిలలో కేవలం పది శాతం మాత్రమే బకాయిలు విడుదల చేసి,మొత్తం బకాయిలు చెల్లించినట్లుగా చెప్పుకోవడం సరికాద న్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరెడ్డి వెంగళరెడ్డి, పి.రమణారెడ్డి, చల్లా శ్రీనివాసులు, జి.నాగేంద్రకుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జి.నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి వై. రామచంద్రారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు నాగయ్య, నర్రా కోటేశ్వరరావు, మౌలాలి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ వర్ధంతి



దొనకొండ, మేజర్‌న్యూస్: టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ శే నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరుగుతాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దర్శి నియోకవర్గం టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్‌లు పాల్గొంటారని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు శుక్రవారం ఒక్క ప్రకటన ద్వార తెలియచేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సర్పంచ్ ఎంపిటీసీ లు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సోలార్ సదుపాయాలను ఎస్టీలు సద్వినియోగం చేసుకోండి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎస్టీలకు ఉచితంగా అందించనున్న సోలార్ విద్యుత్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. పట్టణ శివారు శ్రీరామ్ నగర్ కాలనీలో ప్రధానమంత్రి సూరి గారు పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్టీ లందరికీ ఉచితంగా సోలార్ విద్యుత్ అందించనున్న ఈ పథకం ద్వారా ఎస్టీలకు విద్యుత్ భారాన్ని తప్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈప్రాజెక్టులో కొంతభాగం కేంద్రం, మరికొంత భాగం రాష్ట్రవాటాగా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.కాలనీలో మొత్తం 150 కుటుంబాలుండగా 100 ఇళ్లకు మాత్రమే విద్యుత్తుమీటర్లు ఉన్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఇందులో 50 మందికిపైగా లబ్ధిదారులు తమ పేర్లు నమోదు చేయించుకున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. అయితే విద్యుత్తు సర్వీసుతో ఆధార్ అనుసంధానం కానందున నేటికీ రాయితీ విద్యుత్తు పొందలేక పోతున్నట్లు కొంతమంది లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. తక్షణమే సచివాలయాల వద్ద ఆధార్ అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తిచేసుకోవాలని సూచించారు. దీని వలన విద్యుత్తు రాయితీ పొందేందుకు అవకాశం ఉందన్నారు. కాలనీవాసులతో మాట్లాడిన ఈఈ తగు సూచనలు చేశారు. ఇంటి నిర్మాణం చేసిన ప్రతి ఎస్టీ కుటుంబానికి ఉచితంగా సర్వీసు, మీటరు ప్రభుత్వం అందిస్తుందన్నారు. దీన్ని అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివిజన్ మొత్తంలో 23,500 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులున్నారని, ఇప్పటి వరకు 5,324 మంది పేర్లు నమోదు అయ్యాయని"ఈఈ వివరించారు. జీవనం కోసం లబ్ధిదారులంతా వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిన నేపథ్యంలో నమోదు ప్రక్రియ ఆలస్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ దామోదర్, ఏఈఈ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో వయోజన విద్యా శిక్షణ



కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపి డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఉల్లాస్ (వయోజన విద్యా శిక్షణ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపిడిఓ బి.రామాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా కో ఆర్డినేటర్ ఎపియం బి.గోపినాథ్, సిసిలు, విఓఎలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు. అనంతరం విఓఎలకు, విటిలకు శిక్షణా కరదీపికలను అందజేయడం జరిగింది.

# నేడు కందులూరులో ఎన్టీఆర్, దామచర్ల విగ్రహావిష్కరణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు కందులూరులో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు నూతన విగ్రహావిష్కరణ జరుగునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయ్ కుమార్, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, దామచర్ల జనార్దన్, దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజి తోపాటు కొండేపి నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని నేడు సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతి రైతును ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు వివరాలని ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ నారాయణ రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ఇండ్ల చెరువు మంగినపూడి రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు సిబ్బందికి సహకరించిఫార్మర్ రిజిస్ట్రీ నందు పేర్లు నమోదు చేయించుకోవాలని రైతులని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించారు. దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడినంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. నమోదు చేసేందుకు రైతు ఆధార్ పట్టాదారు పాసుబుక్ మొబైల్ నంబర్ రైతు సేవా కేంద్ర సిబ్బందికి అందించి పేరు నమోదు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమం రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు విన్ని బాబు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం



కర్లపాలెం, మేజర్ న్యూస్ శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామస్తులందరు కల్యాణ మహోత్సవంలో పాల్గొని వీక్షించారు. కర్లపాలెం మండలం పెద పులుగువారిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 20 వ వార్షిక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పరిమి రామకృష్ణశాయి ,పుచ్చా కేశవ బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో సాంబశివారెడ్డి దంపతులచే శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.హారతి మాత్రపుష్పము ,తీర్థప్రసాదాలు అనంతరం 1000 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

## కన్నుల పండుగగా భావనఋషి స్వామి రథోత్సవం



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో శ్రీ భద్రవతి సమేత భావనఋషి స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగ సాగింది. స్వామి అమ్మవారి విగ్రహలకు రథంలో ఉంచి ఆలయం వద్దనుండి పట్టణ పుర విధుల్లో ఊరేగించారు. స్వామి అమ్మవార్లు కొలువైయున్న రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. చీరాల పట్టణం పేరాలలో శ్రీ పద్మావతి సమేత బావన రుషి స్వామి ఆలయాన్ని 1925 లో సంవత్సరం నిర్మించారని, ఈ ఏడాదితో 100 ఏళ్ళు పూర్తి చేసుకుందని, గత 60 ఏళ్లుగా రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దాయ్య, టీటీడి బోర్డు మెంబర్ జానకిదేవి, ఆలయ కమిటీ సభ్యులు మునిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా లక్ష్మీనారాయణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ అయినటువంటి కోసూరు లక్ష్మీనారాయణ  మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమింపబడినందుకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనం తరం అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞే సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పాలపర్తి రాము, సమాచార కార్యనిర్వాహక కార్యదర్శి లు బండ్రెడ్డి గోపి ,విన్నకోట శ్రీనివాసరావు, రాజా రమేష్, జాన్ వెస్లీ, బొగ్గవరపు శివ, జిడుగు బాల కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, తదితర జిల్లా ప్రెస్ క్లబ్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## పంట మ్యాపింగ్ పరిశీలిస్తున్న రమణారెడ్డి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరివారిపాలెం పంచాయితీలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ని గ్రామాలు ఏ పంటలు వేశారు. వాటర్ సదుపాయాలు గ్రామ వసతులు ఏమేమి ఉన్నాయి అని గ్రామ సచివాలయం వద్ద మ్యాపు వేసి చూపించారు వారు వేసిన పంటలు సదుపాయాలు ఏది ఎక్కడ ఉందో రైతులకు వివరించారు. చీరాల వ్యవసాయ సలహా మాజీ చైర్మన్ కావూరి రమణారెడ్డి, ప్రొఫెసర్ విద్యార్థులు, రైతులు మంచాల తారక్ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ చర్యలకు ఆదేశాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం జరిగింది. గణతంత్ర దినోత్సవం కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ కవాతు నిర్వహించేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ సి సి క్యాడెట్లు, స్కౌట్స్ విద్యార్థుల ప్రదర్శన నిర్వహణ పోలీసులు పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా వేదిక అలంకరణ ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. వేడుకలు జరిగే మైదాన ప్రాంతం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ కమిషనర్ దేనని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు. 11




ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధిని చాటి చెప్పేలా 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ఈ వేడుకల నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, లేదా వారి కుటుంబ సభ్యులు ఉంటే వేడుకలకు ఆహ్వానించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో పాల్గొన్న వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అతిథులకు గ్యాలరీలు ఏర్పాటు చేసి ఘనంగా ఆహ్వానించాలన్నారు. జిల్లా అభివృద్ధిలో విశేష సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ పరిష్కారాలు అందించాలన్నారు. ఎంపిక ప్రక్రి య శరవేగంగా చేపట్టాలన్నారు. రాజభవన్ లో జరిగే వేడుకలలో పరిష్కారాలు అందించడానికి సామాజిక సేవలు, పర్యావరణ పరిరక్షణ కొరకు విశేషంగా కృషి చేస్తున్న వారిని ఎంపిక చేయాలన్నారు. ఈ సమావే శంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్ పి విఠలేశ్వర్ రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం పై అధికారులు సానుకూలంగా స్పందించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూలంగా స్పందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్ లో జరిగింది. దివ్యాంగుల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆరా తీశారు. జిల్లాలో వికలాంగుల సంక్షేమ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన పంపామన్నారు. జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి దివ్యాంగులు వచ్చేలా బస్సు సౌకర్యం ఏర్పాటుపై చర్చించారు. దివ్యాంగులు బాపట్లకు వచ్చేలా బస్సు సౌకర్యం ఎందుకు ఏర్పాటు చేయలేదంటూ ఆయన అసహనం వ్యక్తపరిచారు. దివ్యాంగులు అర్జీలు పెట్టి నెల గడిచినా ఎందుకు స్పందించలేదని ఆరా తీశారు. బస్సు సౌకర్యంపై వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి ఆర్టీసీ అధికారులకు పంపాలని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి ని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి అనుమతి



రాగానే దివ్యాంగులకు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపడతామన్నారు. మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు రూ.15వేలు పింఛను మంజూరు కొరకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లే బాధ్యత జిల్లా వైద్య శాఖ అధికారిపై ఉందన్నారు. అక్కడ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తేనే పింఛన్ మంజూరు అవుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్జీలను వెనువెంటనే పరిష్కరిస్తే అర్జీ దారులు సంతోషం వ్యక్తపరుస్తారన్నారు. వచ్చిన తక్కువ అర్జీలను కూడా పరిష్కరించకపోవడం పట్ల అధికారులలో నిర్లిప్తత వ్యక్తమవుతుందన్నారు. అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వారంలో మూడు రోజులపాటు బాపట్లలో అందుబాటులోనే ఉండి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యలపై ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలను అధికారులు చూడటం లేదన్నారు. అర్జీల పరిష్కారంపై సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి అవగాహన కల్పించాలన్నారు. వారిని సంతృప్తి పరచాలన్నారు. అర్జీలు పునరావృతం గాకుండా చూడాలన్నారు. కిందిస్థాయిలో అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు గ్రామ, మండల స్థాయిలలో సిబ్బందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కులగణన కింద వచ్చిన అర్జీలను పుర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. కులగణన అర్జీల స్వీకరణ గడువు ఈనెల 16 నుండి 20 తేదీకి ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్: సీఐ ప్రభాకర్ రావు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆటో డ్రైవర్లను పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్లోకి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎర్రగొండపాలెం సీఐ ప్రభాకర్ రావు ఆటోలు పరిమితికి మించి మనుషులను ఆటోలలో గమ్యస్థానాలకు చేర్చటంలో విఫలమవుతున్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం చేస్తున్న వారి జీవితాలతో ఆటలాడుకోవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే వారిని పరిమితి మించి ఎక్కించుకో కూడదు అని సూచించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘి ంచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ నియమనిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయ డం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని



సూచించారు. ఇన్సూరెన్స్ ఇతర రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని పరిమితి నుంచి ప్రయాణికులను ఎక్కించిన అతివేగంగా ఆటో నడిపిన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిఐ ప్రభాకర్ రావు, పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల టీడీపీ అధ్యక్షుడు వెంగయ్యకు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లా కళాశాలనందు పిహెచ్‌డి డాక్టరేట్ పొందినందుకు శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో పెదరాజుపాలెం, బోయమడుగుల, గుంతచెన్నంపల్లె పంచాయితీకు చెందిన పలువురు నాయకులు, అభిమానులు డాక్టర్ వెంగయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని సమాజానికి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని రాజకీయ ఉన్నతపదవులు పొందాలని కోరుకుంటూ డాక్టర్ వెంగయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.రామకృష్ణంరాజు,




దనేంకుల మాలకొండయ్య, సుబ్బారాయుడు, ఆవుల మహాలక్ష్మయ్య, వెంకట లక్ష్మయ్య, ఆవుల వెంకటేశ్వరరావు, రొంపెర్ల నాగేంద్ర, కె.ప్రసాద్, కొత్తబాబు, వెంకటరెడ్డి, జి.అల్లూరయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వెంకన్న చౌదరి



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి మానవత్వం చాటుకున్నారు తన పనుల నిమిత్తం దర్శి వెళ్లిన ఆయన టీ స్టాల్ వద్ద కాలుకి గాయాలు అయి ఆకలితో అలమటిస్తున్న వారిని చూచి చలించి పోయాడు. వెంటనే వారికి వైద్యం చేయించి భోజనం పెట్టించి వారి ఆకలి తీర్చి వారికి బట్టలు ఆర్థిక సాయం అందించి తన మానవత్వం చాటుకున్నారు.

## నియోజకవర్గ ప్రత్యేకాధికారిణిగా ప్రకాశం జిల్లా పరిషత్ సీఈవో బాలమ్మ

అద్దంకి, మేజర్‌న్యూస్:అద్దంకి నియోజకవర్గ ప్రత్యేకాధికారిణిగా ప్రకాశం జిల్లా పరిషత్ సీఈవో బాలమ్మ నియమితులయ్యారు. ఆమేరకు శనివారం ఉదయం పది గంటలకు శింగరకొండపాలెం వద్ద జరిగే స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఎంపీడీవో బత్తిన సింగయ్య తెలిపారు.

**నేడు పురపాలక సంఘంలో స్వచ్ఛ దివస్ ప్రదర్శన...**
స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రదర్శన నిర్వహించనున్నట్లు కమిషనర్ డి. రవీంద్ర తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పురపాలక కార్యాలయం వద్ద జరిగే ఈ ప్రదర్శన అనంతరం ప్రతిజ్ఞ జరుగుతుందని ఆయన వెల్లడించారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విరాళం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి పామూరు మండలం పుట్టపునాయుడిపల్లి గ్రామానికి చెందిన టీడీపి నాయకులు ఆర్ మాల్యాద్రి చౌదరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి 10,100 రూపాయలు నగదును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా వచ్చి విరాళాలు అంద జేయడం అభినందనీయమన్నారు. విరాళం అందజేసిన ఆర్ఎమ్‌సి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందిం చారు.

## రైతులు పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లమడుగుల గ్రామంలో శుక్రవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, ఉద్యాన అధికారిణి కుసుమ, సిబ్బంది కంది, వరి, జొన్న పంటలు వరినారుమళ్లు పరిశీలించి తెగుళ్ల నివారణకు పంటల అధికదిగుబడికి పలుసూచనలు చేశారు. అనంతరం గ్రామంలో రైతులతో సమావేశమై పంటల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ వ్యవసాయ పథకాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు వేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉద్యాన పంటలకు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు రైతులు ఉద్యాన పంటల సాగుబడి చేసుకోవాలని హార్టికల్చర్ అధికారి కుసుమ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, ఉద్యాన అధికారిణి కుసుమ, ఏఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది హరీష్, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిని సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ అయినటువంటి కోసూరు లక్ష్మీనారాయణ శుక్రవారం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమింపబడినందుకు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞేసురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పాలపర్తి రాము, సమాచార కార్యనిర్వాహక కార్యదర్శి లు బండ్రెడ్డి గోపి ,విన్నకోట శ్రీనివాసరావు, రాజా రమేష్, జాన్ వెస్లీ, బొగ్గవరపు శివ, జిడుగు బాల కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు, తదితర జిల్లా ప్రెస్ క్లబ్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## నేడు సింగరకొండపాలెం రానున్న మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరు కానున్నట్లు కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 10 గంటలకు పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలెం లోను, 11 గంటలకు సింగరకొండ పాలెం లో జరిగే వర్ధంతి కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

# సమస్యలు తెలుసుకుంటున్న యువ నాయకుడు యారవ శ్రీను



పామూరు, మేజర్‌న్యూస్: అమ్మమ్మ సొంత పంచాయతీ అయిన పామూరు మండలంలోని పడమర కట్టకిందపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యారవ శ్రీనివాసులు శుక్రవారం పర్యటించారు. పడమర కట్టకింద పల్లి, కందులవారిపల్లి, డి.వి.పల్లి గ్రామాలలోని పలు ప్రాంతాలలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సహకారంతో పంచాయతీని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని గ్రామస్తులతో ముచ్చటించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు టిడిపి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని నిరంతరం కృషి చేస్తానన్నారు. పడమర కట్టకిందపల్లి పంచాయతీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గట్లా కొండారెడ్డి, పంచాయతీ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో అత్యవసర వైద్యసేవలు కల్పించండి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన మండల కేంద్రమైన సి.ఎస్.పురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అత్యవసర వైద్యసేవల సదుపాయాలు కల్పించి వైద్యసిబ్బందిని పెంచాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని పలువురు మండల ప్రజలు కనిగిరి శాసనస భ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని జిల్లా ఉన్నతాధి కారులను కోరుతున్నారు. సువిశాలమైన 23పంచాయితీలు సుమారు 40కుపైగా గ్రామాలున్న మండలంలో సి.ఎస్.పు రం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఉన్నప్పటికీ అత్యవ సర వైద్యసేవలకు సంబంధించి ఇ.సి.జి,ఎక్స్ రే,స్కానింగ్ వంటి సదుపాయాలు లేక అంతేకాకుండా వైద్యాధికారులు, వైద్యసిబ్బంది కొరతగా ఉండటం వలన సకాలంలో వైద్యం లభించక పామూరు కనిగిరి ఒంగోలు నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్తున్నారని అత్యవసర వైద్యం అందక కొందరు మధ్యలోనే మృత్యువాత పడుతున్నారని అంతేకా కుండా మండలం మారుమూల ప్రాంతంలో ఉండటం వలన అత్యవసర వైద్యం అందక భయాందోళనకు గురవు తున్నట్లు అదేవిధంగా కొందరు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్లాలంటే ఆర్థికస్థోమత లేకపోవడం కారణంగా వైద్యం చేయించుకోలే కపోతున్నారు. శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్య కేంద్రంలో ఇ.సి.జి, ఎక్స్ రే, స్కానింగ్ పరికరాలు కల్పించి పూర్తిస్థాయి వైద్యసిబ్బందిని నియమించి మండల ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం



అద్దంకి, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో మండలంలోని చిన్నకొత్తపల్లికి చెందిన యువకుడు ఎం. గురవయ్య (29) దుర్మరణం చెందాడు. ఈ సంఘటన నామ్ఎక్స్‌ప్రెస్ రహదారిపై చక్రాయపాలెం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు చిన్నకొత్తపల్లికి చెందిన గురవయ్య అద్దంకి పట్టణంలోని ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు. రోజు మాదిరిగానే ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై అద్దంకి బయల్దేరాడు. చక్రాయపాలెం ఉన్నత పాఠశాల ఎదుట గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. ప్రమాదానికి కారణమైన వాహనచోదకుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న 108సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. నామ్ రహదారి అంచుల్లో మృతుని ద్విచక్రవాహనం పడి ఉండగా తలకు తీవ్రగాయాలు కావటంతో దుర్మరణం చెందినట్లు పోలీసులు నిర్ధరించారు. సంఘటనా స్థలాన్ని సీఐ ఏ.సుబ్బరాజు, ఎస్సై ఖాదర్ భాషా పరిశీలించారు. సంఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. మృతునికి రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. తల్లి శివమ్మ, భార్యహేమలత తో కలిపి నివాసముంటున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు. శవపంచనామా అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని వైకాపా నేత కరణం వెంకటేష్ సందర్శించి నివాళులు అర్పించారు.

# సందేహాత్మకంగా యువకుడు మృతదేహం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని నమఃశివాయ గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ (25) యువకుడు కురిచేడు గ్రామ యూనియన్ బ్యాంక్ పక్కనే ఓ ఇంటి పైన అనుమానస్పద రీతిలో మృతదేహంను శుక్రవారం ఉదయాన్నే గుర్తించడం జరిగింది. యువకుడు ప్రక్కనే పురుగుమందు బాటిల్ కూడా ఉండటంతో ఇది హత్య? లేక ఆత్మహత్య? అని అనేక రకాల సందేహాలతో ఉన్నది. శుక్రవారం ఉదయాన్నే విషయాన్ని తెలుసుకున్న వారి తల్లిదండ్రులు, బంధువులు మృతదేహం యశ్వంత్ కుమార్ చూసి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న కురిచేడు పోలీస్ వారు ఎస్సై ఎం.శివ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని మృతదేహ చుట్టుపక్కల ప్రదేశాలను పరిశీలించి అనంతరం పోస్టుమార్టం రిపోర్ట్ వరకు మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని నమశ్శివాయ: పురం గ్రామానికి చెందిన వ్యక్తి రాత్రి వేళలో కురిచేడు గ్రామంలో ఉన్న ఇంటి దగ్గరికి వచ్చి ఇంటి పైన అనుమానస్పద రీతిలో మృతదేహంగా కనిపించటం ఏమిటి అసలు విషయం ఏం జరిగి ఉంటుందని పలు సందేహాలను ప్రజలు చర్చించుకోవడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ పోలీస్ శాఖ వారు దర్యాప్తులో నిజా నిజాలు తెలియనున్నాయి.

# నేడు టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేనక్కా ఆనందబాబు విచ్చేస్తున్న ట్లు చెప్పారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ, కూటమి నాయ కులు,కార్యకర్తలు, అభిమానులు కార్యాలయం వద్దకు వచ్చినచో అక్కడి నుండి అందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వెళ్లి నివాళులర్పించటం జరుగుతుందని, కార్యకర్తలు పాల్గొనాలని సాయిబాబా కోరారు.

## మద్యం మత్తులో వివాదం

- పాణ సంకటకంలో ఒక వ్యక్తి
- కత్తిపోట్లతో మరో వ్యక్తి ఆసుపత్రి లో చేరిక



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మద్యం మత్తులో జరిగిన వివాదం చిలికి చిలికి,కత్తిపోట్లకు దారి తీసింది.ఈస ంఘటనలో ఒక వ్యక్తి కి తలకు తీవ్ర గాయాలై గుంటూరు ప్రభుత్వ వైద్యశా లలో మృత్యుతో పోరాడుతున్నాడు. వివ రాల్లోకెళ్తే మండల కేంద్రమైన వేమూరు లో గురువారం రాత్రి పదిన్నర గంటల సమయంలో పోతర్లంక సుబ్రహ్మణ్యం (బుల్లబ్బాయి) అద్దేపల్లి జాన్ వెస్లీ కలిసి మద్యం తాగుతూ వివాదపడ్డారు.ఈ వివాదం చిలికి చిలికి గాలి వానగా మరి బుల్లబ్బాయి జాన్ వెస్లీపై కత్తితో దాడి చేయగా ఇదే సమయంలో అక్కడే మద్యం తాగుతున్న జాన్ వెస్లీ సోదరుడు, అద్దేపల్లి ప్రవచన్,బోనిగడ్డ డేవిడ్ లు కత్తితో దాడి చేస్తావా అంటూ దాడి చేసిన బుల్లబ్బాయిని రాళ్లతో తలపై తీవ్రంగా గాయపరచగా చెవి పై భాగంలో తీవ్ర గాయమై ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లాడు వెంటనే బంధువులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు, అదేవిధంగా కత్తిపోట్ల గురైన జాన్ వెస్లీ తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు వేమూరు పోలీసులు తెలియజేశారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేమూరు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు.

## ఈ పంట నమోదుతోనే ప్రభుత్వ పథకాలు



అద్దంకి,మేజర్‌న్యూస్: ఈ పంట నమోదు తోనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ అన్నారు. దేనువకొండ, గోపాలపురం గ్రామాలలో శుక్రవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా ఆయన మాట్లాడుతూ ప్రతి పంట గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద నమోదు చేయించుకోవాలని సూచిం చారు. మండల వ్యవసాయా ధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ వరి లో మంచు కారణం గా వరి కంకులలో మానికాయ ఏర్పడిందని పంట దెబ్బ తినకుండా కార్బండిజాం ఎకరాకు 250 గ్రాములు పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మం లో ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ రాయితీ పై తైవాన్ స్ప్రేయర్ లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేష్, జొన్నలగడ్డ కృష్ణ, యర్రా రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలు ప్రారంభం




**పాల్గొన్నబహుమతి దాతలు వరికుంట్ల, గునుపూడి**

**క్రీడాకారులు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలకు సీఐ వెంకటేశ్వర్లు**

పొదిలి, మేజర్‌న్యూస్: క్రీడాకారులు క్రీడలపై నైపుణ్యం పెంచుకొని ప్రత్యేక దృష్టి సారించినట్ల యితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని పొదిలి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. జూనియర్ కళాశాల ఆవరణలో 28వ రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్ తక్రా పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు టీవీలో వీక్షించడమే తప్ప ప్రత్యక్షంగా పొదిలిలో చూడటం ఇదే ప్రథమం అన్నారు. ఇలాంటి క్రీడలను నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.వేమన, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ సర్పంచ్ షేక్ జిలాని భాష. ఆర్గనైజింగ్ సెక్రటరీ కే కొండ రాజు, పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో సెమీ ఫైనల్ పోటీలకు తూర్పుగోదావరి, కర్నూల్, ప్రకాశం, అనంతపురం జిల్లాల జట్లు, బాలికల విభాగంలో తూర్పు గోదావరి, విజయనగరం ప్రకాశం, అనంతపురం జిల్లాల జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో సెపక్ తక్రా నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏపీ ట్రెక్-3 లో ప్రకాశం విద్యార్థులు



కందుకూరు, మేజర్ న్యూస్ :గుంటూరు గ్రూప్ పరిధిలో జరగనున్న ఏపీ ట్రెక్-3 కొండవీడు క్యాంప్ ఈ నెల 16నుంచి 23 వరకు జరుగుతుంది. ఈ క్యాంపుకు ఏపీ అండ్ తెలంగాణ నుంచి 510 ఎన్సిసి క్యాడెట్లు పాల్గొననున్నారు.ఇందులో గుంటూరు గ్రూపు అండర్ లో ఉన్నటువంటిఈ 34 ఆంధ్ర బెటాలియన్ పరిధిలో ఉన్న ఉన్నటువంటి 185 ఏ కాయ్ కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి మరియు ప్రకాశం డిస్ట్రిక్ట్ నుంచి నలుగురు సీనియర్‌వింగ్ క్యాడెట్లుఎంపిక కావడం జరిగింది. ప్రకాశం ఇంజనీరింగ్‌కాలేజ్ విద్యార్థినిలు ఎన్.మాధవి, కే.శ్రీ వేణి, కే.మల్లేశ్వరి, సుకన్యలు ఎంపిక కావడం గర్వకారణం అని కాలేజీ నిర్వాహ కులున్నారు. ఈ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశం గుంటూరు యొక్క చారిత్రాత్మక ప్రాంతాలైన కొండవీడు మొదలగు ప్రాంతాలలో క్యాడేట్లను ట్రెక్కింగ్ కి తీసుకు వెళ్లడం జరుగుతుంది. అదే విధంగా క్యాడెట్లు యొక్క ఫిజికల్ ఫిట్నెస్ అబ్జర్వ్ చేస్తారని ఇంటర్నేషనల్ మౌంట్ నీర్ షేక్ హిమామ్ షా వెల్లడించారు. ఇలాంటి క్యాంపులకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సిసి విద్యార్థులు సెలెక్ట్ కావడం ఎంతో ఆనందకరంగా ఉందని కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ ఎన్సిసి నిర్వాహకులు అకడమిక్ ఇన్ చార్జ్ మీరావలి,సహాయక ఎన్సిసి ఇన్ చార్జ్ సంతోష్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# కె.యస్.రాయల్ ఎస్వీ ప్రసాద్ క్రికెట్ టోర్నమెంట్ విజేత మధుమహిటీమ్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కె.యస్ రాయల్ ఎస్వీప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతగా మధు మహి టీమ్ నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ నందు మధు మహి టీమ్ సింగరపల్లె జనసేన టీమ్ తలపడగా టీమ్ విజేతగా ప్రధమబహుమతి టీమ్ రన్నరుగా రెండవ బహుమతి అందుకున్నారు. ఈసందర్భం గా జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ప్రథమబహుమతి దాత మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు సహకారంతో 50,116 రూపాయల నగదు ట్రోఫీని మధు మహి టీమ్, రెండవ బహుమతి దాత మాజీసొసైటీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి సహకారంతో 30,116 ట్రోఫీని సింగరపల్లె జనసేన టీమ్, మూడవ బహుమతి దాత మాజీ వైస్ ఎంపిపి బొబ్బూరి రమేష్ సహకారంతో 20,116 ట్రోఫీ సి.ఎస్.పురం హెూంటీమ్, నాలుగవ బహుమతి దాత ఎంపిటిసి మన్నేపల్లి పెద్దన్న సహకారంతో 10,116 ట్రోఫీ సిఎస్‌పురం ఎనిగడ్డ టీమ్ అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో సర్పంచ్ శ్రీరాంపద్మావతి, మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మాజీ సొసైటీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, యస్ఐ ఆర్.సుమన్, పలువురు ప్రముఖులు, నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఎన్టీఆర్ జయంతిని విజయవంతం చేయండి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు తెలుగు సినీ పరిశ్రమలో వెలుగు వెలిగిన కథానాయకుడు, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం జరుగును. నేడు ఉదయం 10 గంటలకు హనుమంతునిపాడు మండల పార్టీ కార్యాలయం రావాల్సిందిగా మండల పరిధిలోని 23పంచాయతీల తెలుగుదేశం గ్రామా పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ యూనిట్ బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్టీఆర్‌కి ఘనమైన నివాళులర్పించాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలియజేశారు.

**కనిగిరిలో...**

టీడీపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్థంతి కార్యక్రమం అమరావతి గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# గంగమ్మతల్లిని దర్శించుకున్న బిసివైపార్టీ అధినేత



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన సి.ఎస్.పురం పట్టణంలోని డిజిపేటకు వెళ్లే రహదారి పక్కన గల గంగమ్మతల్లి దేవస్థానంలో భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) వ్యవస్థాపక అధినేత బోడె రామ చంద్ర యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సోదరులు ఘనస్వాగతం పలుకగా బోడెరామ చంద్ర యాదవ్ దేవస్థానంలో అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. అనంతరం స్థానిక యాదవ సంఘం నాయకులు బోడె రామచంద్ర యాదవ్‌ను గంగమ్మతల్లి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బోడె రామచంద్రయాదవ్ వెంట నియో జకవర్గ, మండల యాదవసోదరులు పాల్గొన్నారు.

# నేడు బసవపురంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని కెల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బసవపురంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తు న్నట్లు టిడిపి నాయకులు కట్టా చిన్న వెంకంబొట్లు తెలిపారు. ఎన్.టి.ఆర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో దర్శి నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు పాల్గొంటారని తెలి పారు. మండలంలోని టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెంకం బొట్లు తెలిపారు.

# రైతులకు ఐడి కార్డులు జారీ చేస్తాం: ఏడిఏ




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పంటలు సాగు చేసే రైతులకు అనేక ప్రయోజనాల కోసం ఐడికార్డులు జారీ చేయడం జరుగు తుందని ఏడిఏ బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని శంకరాపురం, నూజిల్లపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సాగులో ఉన్న మిరప, కంది పంటలను ఏడిఏ ఏవోలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట కోత దశకు దగ్గరగా ఉందని రైతులు కంది పంటలో మెరుగైన సస్యరక్షణ చర్యలు చేపట్టి దిగుబడులు సాధించాలన్నారు. మిరప పంటలను బొబ్బర తెగులు, నల్లి పంటలను నాశనం చేయడం జరుగుతుందని వాటిని రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టి మిరప పంటలను కాపాడుకోవాలని సూచించారు. కంది రైతులు పంట దిగుబడులను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## ఆటో, వాహనదారులకు కౌన్సిలింగ్ :ఎస్ఐ



కంభం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలమేరకు కంభం పట్టణంలో పరిమితికి మించి అత్యాశతో ప్రయాణికులను ఎక్కించుకొని మమ్మల్ని అడిగేవాడు లేడు అనే విధంగా ప్రవర్తిస్తున్న ఆటో వాహనదారులకు కంభం ఎస్సై నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నోసార్లు నచ్చజెప్పినా మీ పద్ధతి మారడం లేదని ఇకపై ఉపేక్షించేది లేదని కేవలం మీ అత్యాశతో ఇంతమందిని ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తే ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని ఇకపై మీ ధోరణి ఇలాగే ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆటో వాహనదారులను హెచ్చరించారు. అలాగే ప్రయాణికులతో మీరు కేవలం ఒకరోజు కూలీ కోసం ఇంతమంది ప్రయాణిస్తే అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే మీ పరిస్థితి ఏమిటని మీరు క్షేమంగా వస్తారని ఇంట్లో మీ పిల్లలు ఎదురుచూస్తూ ఉంటారని మీరు క్షేమంగా ఇంటికి వెళితేనే మీ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారని ప్రయాణికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మి పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం పర్యటించానున్నారు. తెలుగు దేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్థంతి సందర్భంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాకర్ గొట్టిపాటి లక్ష్మి పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు ముండ్లమూరు టౌన్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళు లు అర్పిస్తారు. 11గంటలకు తాళ్లూరు టౌన్లోని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు.

12 గంటలకు దర్శి టౌన్ గడియార స్థంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహం, నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. 1 గంటలకు దొనకొండ టౌన్లోని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. 1.30 గంటలకు కురిచేడు టౌన్‌లో ఎన్టీఆర్ వర్థంతి కార్యక్రమంలో పాలొంటారు. సాయంత్రం 6 గంటలకు ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి పంచాయతీలోని బసవాపురం గ్రామంలో నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

## కుష్టువ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### ఈనెల 20 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాను కుష్టువ్యాధి రహితంగా మార్చేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. డి.ఎం.హెచ్.ఓ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి పరిస్థితిని వివరించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కుష్టువ్యాధి నిర్ధారణ కోసం ప్రత్యేక అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది నవంబరు నెలాఖరు వరకు జిల్లాలో మొత్తం 91 కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. 'జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం' లో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధిత పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆమె ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి సురేష్ కుమార్, డి.సి. హెచ్.ఎస్. సూరిబాబు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛత దివాస్ కార్యక్రమం:కలెక్టర్





బాపట్ల మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివాస్ కార్యక్రమాలు ప్రతినెల మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛభారత్- స్వచ్ఛత మిషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని కలెక్టర్ చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, ఆహ్లాదకరమైన వాతావరణంతో జీవించే అవకాశాలను కల్పించాలని ఉద్దేశించిందన్నారు. ప్రతి నెల ఒక అంశా న్ని ప్రాధాన్యతగా తీసుకొని విస్తృతంగా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగం, ఎంపీడీవోలు, తహసిల్దార్లు సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం మండల కేంద్రాలలో ర్యాలీలు మానవ హారం ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలోనూ ఎంపిక చేసిన సచివాలయం పరిధిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోడానికి విస్తృతంగా మొక్కలు నాటాలని, వ్యర్థాల తొలగింపు పద్ధతి ప్రకారం చేపట్టాలన్నారు. బీసీలు, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కులాల వారు, కాపుల ఆర్థిక అభివృద్ధి కొరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో ఓబిఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రుణ సదుపాయం పొందగోరే అభ్యర్థులు గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆహ్వాన పత్రికలు, శిలాఫలకాలలో పేర్లు పొందుపరచడం లోనూ ప్రోటోకాల్ విధిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలపై డి ఆర్ సిలో ప్రజా ప్రతినిధులు ప్రశ్నించిన అంశాలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లా లక్ష్యం మేరకు 50వేల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగిందన్నారు. అదనంగా మరో 25 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో లక్ష్యాలు చేరుకోవాలన్నారు. వందరోజుల ప్రణాళిక అమలు, పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. సాగునీటి కాల్వల పనితీరు, పూడికతీత పనులు, రబీ సీజన్లో నీటి విడుదల, ఎత్తిపోతల పథకాల అమలు తీరుపై సమీక్షించారు. ఉపాధి హామీ పథకం అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నూకసాని కుటుంబం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2025 జనవరి 17వ తేదీ ఉదయం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొంది, ఆలయ ఆచార పరమైన కార్యక్రమాలలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి, వేదపండితుల ఆశీర్వచనాలతో దర్శన సౌకర్యాలు కల్పించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు

### కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు

### డా . డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనేదానికి ఈ ప్యాకేజినే నిదర్శనం. వైసీపీ హయాంలో స్టీల్ ప్లాంట్ ని నిర్వీర్యం చేసేందుకు జగన్ అండ్ కో కుట్రపన్నారు. మోదీ, బాబు జోడితోనే స్టీల్ ప్లాంట్‌కి పూర్వ వైభవం. గత వైసీపీ అసమర్థ పాలనతో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో కేంద్రం నుంచి రాష్ట్రానికి సాధించింది శూన్యం. నేడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు.

## రీ సర్వేను విజయవంతం చేయాలి

### - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రైతులు, ప్రజల సహాయ సహకారాలతో రీసర్వే పూర్తి చేసి ప్రజలకు విలువైన శాశ్వతమైన రెవెన్యూ సర్వే రికార్డులు అందించుటకు గాను ప్రతి ఒక్కరూ కృషి చేసి రీ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం జేసి ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో 38 మండలాల్లో మండలానికి ఒక్కొక్క గ్రామం చొప్పున 38 గ్రామాలలో రీ సర్వే జనవరి 20వ తేదీ నుంచి మొదలు పెట్టబోతున్నారు. ఈ సర్వే ఒక రైతులకు ఉపయోగపడే విధంగా రెవిన్యూ విఆర్ఓ తాసిల్దారు పర్యవేక్షణలో వెబ్లాండ్లు ఎఫ్బి ఓఎల్ఆర్ పూర్తి చేయడం అప్డేషన్ చేయడం జరగవలెను శ్రీ సర్వే జరిగే భూములందు రిసర్వే పర్యవేక్షణ సంబంధిత తాసిల్దారు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్డిఓ, సబ్ కలెక్టర్ తప్పనిసరిగా పరిశీలన చేయాలన్నారు. మొబైల్ మెజిస్ట్రేట్ అయిన రీసర్వ్ డిప్యూటీ తాసిల్దారు ఫ్రీ సర్వ సమస్యలు వచ్చిన వాటికి పరిష్కరించాలని సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారులు కేష్ గౌష్ బాషా ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అన్ని డివిజన్లో డిప్యూటీ ఇన్స్పెక్టర్లు ఆర్ఎస్ డీపీలు మండల సర్వేలు గ్రామ సర్వేలు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలి

### ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టాలి

### గిద్దలూరు పట్టణంలో ఎస్‌టిపి స్కీం అమలు చేయాలి

### వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడికి నిధులు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను కోరిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిద్దలూరు నియోజకవర్గంలోని ట్రైబల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాకి కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఆధార్ కార్డు లేకపోవడం వలన గిరిజనులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని తెలియజేశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో అనేక కుటుంబాలకు ఆధార్ కార్డులు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఆధార్ గుర్తింపు కార్డులను అందచేయాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గిద్దలూరు పట్టణంలో సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఎస్టిపి స్కీమ్ అమలు చేయాలని, రాబోయే వేసవికాలంలో నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## పాకల సముద్ర మృతుల బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్



టంగుటూరు,మేజర్‌న్యూస్:సింగ రాయకొండ మండలం పాకల సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి చెందడం ఒకరు గల్లంతు అవడం చాలా బాధాకరమని, మానవతా కోణంలో ఆలోచించి బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవా లని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో కోరారు. పొన్నలూరు మండలం శివన్నపాలెం గ్రామా నికి మాధవ ఆయన చెల్లి జోషిక బంధువు యామిని అలల తీరానికి గల్లంతయి మృతి చెందడం అత్యంత బాధాకరం. సింగరాయకొండకు చెందిన పవన్ గల్లంతవ్వడం ఆచూకీ తెలవకపోవడం జరిగింది. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని శ్రీపతి సతీష్ విజ్ఞప్తి చేశారు.